మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శనివారం 6 జనవరి 2024 పేజీలు 8

## మున్సిపల్ చైర్మన్..
# కోరమోని పై అవిశ్వాసం






- రేసులో కౌన్సిలర్ ఆనంద్ గౌడ్
- 20 మంది జంపింగ్ జిలానీలతో రంగం సిద్ధం
- ఆ కౌన్సిలర్లకు ఎమ్మెల్యే యెన్నం భరోసా
- నవాబ్‌పేట శివారు ఫాంహౌస్‌లో చర్చలు
- 28న ముహూర్తం ఖరారు



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కోరమోని చిన్న నర్సింహులు బిఆర్‌యస్‌పై అవిశ్వాసం తప్పదా అంటే అవుననే సంకేతాలు కనిపిస్తున్నాయి. టిఆర్‌యస్ ప్రభుత్వ హయాంలో అప్పటి రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు అత్యంత సన్నిహితుడుగా, విధేయుడుగా ఉన్న నర్సింహులు మున్సిపల్ చైర్మన్‌గా, మంత్రి సోదరుడు శ్రీకాంత్ గౌడ్‌కు సన్నిహితంగా ఉన్న వైస్ చైర్మన్ తాటి గణేష్ పాలకులుగా కొనసాగుతున్నారు. అయితే రాష్ట్రంలో బిఆర్‌యస్ ప్రభుత్వం మారడంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు భారీ విజయం సాధించారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఓడిపోవడంతో ఆయన స్థానంలో యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికైయ్యారు. ఈ నేపథ్యంలో బిఆర్‌యస్ నేతృత్వంలోని పాలకమండలి చైర్మన్‌ను గద్దె దింపే ప్రయత్నాలు ముమ్మరమైయ్యాయి. మున్సిపల్ చైర్మన్ కోరమోని చిన్న నర్సింహులు పై అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టి మేజార్టీ కౌన్సిలర్ల మద్దతుతో కొత్త చైర్మన్‌ను ఎన్నుకొనేందుకు కాంగ్రెస్ అధికార పార్టీ నాయకులు తహతహలాడుతున్నారు. పాలమూరు మున్సిపాల్ పరిధి లో మొత్తం 49 మంది కౌన్సిలర్లతో మిగతా 2లో

## ప్రజాసమస్యల పరిష్కారం కోసమే..
# మార్నింగ్ వాక్..

- ప్రజలుతమ అభిప్రాయాలను స్వేచ్ఛగా నేరుగా తెలియజేయాలి : మంత్రి జూపల్లి





**కొల్లాపూర్/నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** ప్రజల సమస్యల పరిష్కారం కోసమే మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కొల్లాపూర్ పట్టణంలో శుక్రవారం ఆయన మార్నింగ్ వాక్ చేశారు. పట్టణంలో తిరుగుతూ ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా నేరుగా తెలియజేయాలని మిగతా 2లో

## దరఖాస్తులను తప్పులు లేకుండా
# డేటా ఎంట్రీ చేయాలి

### జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



**గద్వాల మేజర్‌న్యూస్:** జిల్లాలో స్వీకరించిన అభయహస్తం ఆరుగ్యారంటీల దరఖాస్తులను ఎలాంటి తప్పులు లేకుండా డేటా ఎంట్రీ (డిజిటలైజేషన్) చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ నందు ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీ విధివిధానాలపై డేటా ఎంట్రీ ఆపరేటర్లకు మాస్టర్ ట్రేనర్లచే ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జోగుళాంబ గద్వాల జిల్లాల్లోని వివిధ గ్రామ, మున్సిపాలిటీలలో స్వీకరించిన అభయహస్తం దరఖాస్తులను తప్పులు లేకుండా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని కంప్యూటర్ ఆపరేటర్ల కు సూచించారు. ప్రజాపాలన కార్యక్రమంలో తీసుకున్న దరకాస్తులను ప్రజలు ఫిలప్ చేసిన సమాచారానే కంప్యూటర్‌లో డేటా ఎంట్రీ చేయాలనీ, ప్రభుత్వం అందిస్తున్న గ్యారంటి పథకాలు ప్రతి పేద వాడికి చేరేలా ప్రతి లబ్ది దారుడు లబ్ది పొందేలా రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, మహలక్ష్మి, చేయూత పతకాలను చివరి వ్యక్తికి చేరే విధంగా చర్యలు తీసుకోవలన్నారు. డేటా ఎంట్రీ కరెక్ట్‌గా చేయనిచో ఆరుగ్యారంటీల స్కీం లబ్దిదారులకు అందదని, దరఖాస్తు దారుల సీరియల్ నెంబర్, యునిక్‌ఐడిని అప్లికేషన్‌లో రాసి ఎక్సెల్ షీట్‌లో పొందుపరచాలని, ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుదారుల వివరాల నమోదులో ఆధార్ నెంబర్ మరియు పూర్తి వివరాలు కరెక్ట్‌గా ఎంట్రీ చేయాలన్నారు. 350 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు జిల్లాలో ఉన్నారని, ఒకరోజుకు డేట ఎంట్రీ ఆపరేటర్లు ఎన్ని దరఖాస్తులు డిజిటలైజేషన్ చేయగలరో సమాచారం తెలియజేయల న్నారు. డేటా ఎంట్రీ వివరాలను ఆన్‌లైన్‌లో డిజిటలైజేషన్ సమయంలో తప్పిదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ జరపాలని ఎం.పి.డి.ఓలు, ఎం.పి.ఓ లుకు సూచించారు. ప్రతి ఒక దరఖాస్తుకి మొబైల్ ఓ.టి.పి వస్తుందని, మాస్టర్ ట్రైనర్ల చే వాట్సప్ గ్రూప్ చేసుకొని ఏవైనా సందేహాలు ఉంటె మాస్టర్ ట్రైనర్లను అడిగి తెలుసుకోవాలన్నారు. లబ్ధిదారులు సమర్పించే దరఖాస్తులలో ఏ కాలమ్స్ ఎంచుకున్నారో మిగతా 2లో



# ఘోర రోడ్డు ప్రమాదం

- ఆటోతో పాటు బైక్‌ను ఢీకొన్న డిసియం
- ఆరుగురు దుర్మరణం
- బాలనగర్ చౌరస్తా వద్ద ఘటన



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** మహబూబ్‌నగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జడ్చర్ల నియోజకవర్గంలోని బాలానగర్ మండల కేంద్రం చౌరస్తావద్ద ఆటో, బైక్‌ను డిసియం వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆరుగురు దర్మరణం చెందారు. స్థానికులు పోలిసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం సంతరోజు కావడంతో కూరగాయలు ఇతర సరుకులు తీసుకొని గ్రామీణులు తిరుగు ప్రయాణం చేస్తుండగా వీరు ప్రయాణిస్తున్న ఆటోను హైద్రాబాద్ నుండి జడ్చర్ల వైపు వెళ్తున్న డిసియం వాహనం అతివేగంగా ఆటోను, ప్రక్కనే ఉన్న బైకును ఢీకొనడంతో ఆరుగురు ప్రాణాలు కొల్పోయారు. మృతులు అంతా బాల్‌నగర్ మండలం మోతీఘణపూర్ గ్రామానికి చెందినవారు అని భావిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఆటోతోపాటు బైక్‌ను ఢీకొనడంతో మిగతా 2లో



## కోరమోని పై అవిశ్వాసం

(మొదటిపేజీ తరువాయి)

పాటు ఎంపి, యంఎల్‌సి, ఎమ్మెల్యేతో కలిపి 52 మంది ఉన్నారు. అయితే గడిచిన మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్‌యస్ తరపున మేజార్టీ స్థానాల్లో అభ్యర్థులు కౌన్సిలర్లుగా గెలుపొందారు. అప్పుడు కాంగ్రెస్ నుండి నలుగురు కౌన్సిలర్లు ఎన్నిక కాగా ఒక్క మహిళ కౌన్సిలర్ తప్ప మిగితా ముగ్గురు టిఆర్‌యస్ పార్టీలో చేరిపోయారు. యంఐయం, బిజెపి నుండి 6 గురు చొప్పున కౌన్సిలర్లు ఎన్నికైయ్యారు. తాజా పరిస్థుతులను బట్టి చూస్తే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో టిఆర్‌యస్ నుండి బురుజు సుధాకర్ రెడ్డి, ఆనంద్ గౌడ్, లతా లక్ష్మణ్ నాయక్, రమాదేవిలు కాంగ్రెస్ లో చేరారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయంతో ఇప్పుడు అధికార పార్టీ నేతలు పాలమూరు బద్దీయాను కైవసం చేసుకునేందుకు పావులు కదుపుతున్నారు. మున్సిపల్ చైర్మన్ చిన్న నర్సింహులును గద్దె దింపాలంటే 27 మంది కౌన్సిలర్ల మద్దతు కావాలి. దాదాపు 20 మంది టిఆర్‌యస్, ఇతర పార్టీల కౌన్సిలర్లను ఎరవేసి మున్సిపల్ చైర్మన్ పదవిని చేజికించుకోవాలని ప్రయత్నాలు మొదలైయ్యాయి. కాంగ్రెస్ కౌన్సిలర్ ఆనంద్ గౌడ్ చైర్మన్ రేసులో మొదటి వరుసలో ఉన్నారు. బిఆర్‌యస్‌లో కొనసాగుతున్న దాదాపు 20 మంది జంపింగ్ జిలాని కౌన్సిలర్లతో అధికారపార్టీ నాయకులు చర్చలు జరిపినట్లు తెలుస్తుంది. వీరికి రాబోయే ఎన్నికల్లో కూడా టికెట్లు ఇవ్వాలనే ప్రధాన డిమాండ్‌తో ఒప్పందం జరిగినట్లు ప్రచారం జరుగుతుంది. ఈమేరకు స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డితో జంపింగ్ జిలాని కౌన్సిలర్లకు భరోసా కల్పించునట్లు కూడా తెలుస్తుంది. ఇటీవల నవాబుపేట మండల శివారులోని ఓ ఫాంహౌస్‌లో బిఆర్‌యస్, కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకుల మధ్య జోరుగా చర్చలు జరుగునట్లు పట్టణంలో హాట్ టాపిక్‌గా మారింది. ఇదే నిజమైతే ఈ నెల 28న మున్సిపల్ చైర్మన్ కోరమోని చిన్న నర్సింహులును ఆవిశ్వాసంతో గద్దె దింపేందుకు ముహూర్తం ఖారురు అయినట్లు పట్టణ ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

## డేటా ఎంట్రీ చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆ కాలాన్నికరెక్ట్‌గా ఎంట్రీ చేయాలని అన్నారు. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా వచ్చిన దరఖాస్తులన్నింటిని డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమంలో ఇప్పటి వరకు దాదాపు 1.5 లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. డిజిటలైజేషన్ చేసిన దరఖాస్తులన్నింటిని 17 వ తేది తర్వాత సంబంధిత శాఖల ద్వారా ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలనీ అన్నారు. నిర్దేశిత గడువులోపు దరఖాస్తు వివరాల నమోదు పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపుర్వ్ చౌహాన్, చీర్ల శ్రీనివాసులు, జెడ్పి సి.ఈ.ఓ కాంతమ్మ, మాస్టర్ ట్రైనర్ రమేష్, మండల అధికారులు, డిపిఓ శ్యాం సుందర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మార్నింగ్ వాక్..

(మొదటిపేజీ తరువాయి)

సూచించారు. పలువురు చెప్పిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పట్టణం పరిశుభ్రంగా కనిపించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బాధ్యతతో పని చేయాలని సూచించారు. పట్టణంలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించి, వాటిని వేగవంతం చేయాలన్నారు. అభివృద్ధి అంటే ఏంటో తనను గెలిపించిన ప్రజలకు చూపిస్తానని అన్నారు. తనకు ఓటు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.


## ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

మరో వ్యక్తి ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. రోడ్డు ప్రమాదం జరగడంతో బాలానగర్ చౌరస్తావద్ద మృతదేహాలు చెల్లా చెదురుగా పడి ఉన్నాయి. ఇదిఇలా ఉండగా ప్రమాదానికి కారణమైన డిసియం వాహనాన్ని మృతుల







కుటుంబ సభ్యులు, స్థానికులతో కలిసి దగ్ధం చేశారు. ఆరుగురు మృతికి కారణమైన డిసియం డ్రైవర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళన కారులు వాహనాన్ని తగులబెట్టారు. అతివేగం నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు ఆరోపించారు.

# ఆకరి ఇంటికి సైతం లబ్ధి చేకూరాలాసిందే

### - ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో తీసుకుంటున్న అభయ హస్తం దరఖాస్తుల నుంచి గ్రామాలలోని చిట్టచివరి ఇంటికి సైతం లబ్ధి చేకూరుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెద్దమందడి మండల పరిధిలోని వీరాయపల్లి, అల్వాల గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు మంగళ హారతులు, వాయిద్యాలతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ప్రభుత్వ పథకాలను అందించేందుకే అభయహస్తం, ఆరు గ్యారంటీల పథకాలకు ప్రజాపాలన కార్యక్రమంతో దరఖాస్తులను స్వీకరిస్తుందన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు అవసరమైన పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. గత పదేళ్ల బీఆర్ ఎస్ పాలనలో నాయకులు దోచుకున్నారే తప్ప నిరుపేదలకు ఎలాంటి ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూర్చలేదని, కేవలం మాటలతోనే అభివృద్ధి మంత్రం జపించారన్నారు. నేడు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వీరాయపల్లి సర్పంచ్ భాగ్యమ్మ , పెద్దమందడి ఎంపీపీ రఘు ప్రసాద్, సర్పంచులు రాధాకృష్ణ, రమేష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు వెంకటస్వామి. అల్వాల గ్రామ సర్పంచ్ సువర్ణ జగన్మోహన్ రెడ్డి, ఎంపీటీసీ భార్గవి రాజశేఖర్ శెట్టి, తహసిల్దార్ కిషన్, ఎంపీడీవో అఫ్జలుద్దీన్, గ్రామస్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను తప్పక అమలు పరుస్తాం : అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**వంగూరు మేజర్ న్యూస్.** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు పరుస్తామని అచ్చంపేటఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో ఆరు గ్యారెంటీల అమలు కోసం ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన అమలుపరుస్తామని అన్నారు. గ్రామాలలో అర్హులైన వారందరూ ఆరు గ్యారెంటీల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. సంబంధిత అధికారులు ఆరు గ్యారెంటీల అమలు కోసం అర్హులైన వారందరి చేత దరఖాస్తులను స్వీకరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల పాలనగా అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు కాకముందే ప్రతిపక్ష నాయకులు గ్యారెంటీల అమలుపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుపేదలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కనీసం అర్హులైన వారికి రేషన్ కార్డులు పింఛన్లు ఇవ్వలేకపోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తప్పకుండా ఇచ్చిన హామీలను అమలుపరిచి అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కేవీఎన్ రెడ్డి తాసిల్దార్ కిరణ్మయి ఏపీ డి రాజేశ్వరిఎంపీడీవో విజయభాస్కర్ ఎంఈఓ శంకర్ నాయక్ ఎంపీ ఓ కృష్ణ పంచాయతి రాజ్ ఏఈ మణిపాల్ ఈసీ జగన్ లాల్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పండిత్ రావు సర్పంచులు కడారి మల్లయ్య అల్వాల్ రెడ్డి పరశురాములు చెన్నయ్య ఎంపిటిసిలు లక్ష్మమ్మ రమేష్ గౌడ్ పాండురంగారెడ్డి తిరుమలయ్య శంకర్ యాదవ్ క్యామ మల్లయ్య హరీష్ రెడ్డి వెంకట్ రెడ్డి వేమారెడ్డి. కృష్ణారెడ్డి కడారి వెంకటయ్య నారాయణరెడ్డి సతీష్ రెడ్డి ముత్యాల లక్ష్మారెడ్డి బుచ్చిరెడ్డి శివశంకర్ ఖయ్యూం వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్య సంస్కారంతో పాటు గౌరవాన్ని పెంచుతుంది : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** విద్య సంస్కారం ఇవ్వడమే కాదు గౌరవాన్ని పెంచుతుంది అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణం లోని భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు సెట్విన్ సంస్థ, తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు అందిస్తున్న శిక్షణ శిబిరాన్ని సందర్శించి ఆయన మాట్లాడారు. ఆన్లైన్ ద్వారా కోర్సులు చేయడం వేరు ఉపాధి అవకాశాలు పొందడం వేరు అని ఆయన అన్నారు. వచ్చే విద్యాసంవత్సరం ఆఫ్లైన్ ద్వారానే శిక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి విజన్ విద్య, వైద్యం, ఉపాధి మీదనే అని ఆయన స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో మహబూబ్ నగర్ గొప్ప విద్యా కేంద్రం గా మారుతుంది అని ఆయన అన్నారు. అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ సంస్థ నిర్వాహకులు సాధిక్, మాధురి, సూరిబాబు, నాగేశ్వరరావు, బాయ్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవంత చారి, లెక్చరర్ నర్సింహరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ లక్ష్యం : ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** తండాలు గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్మని గ్రామాలను తండాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాజాపూర్ మండలంలోని సింగమ్మ గడ్డ తండా నుండి అంజమ్మ గడ్డ తండా వరకు నూతన బీటీ రోడ్డు కు శంకుస్థాపన చేశారు. అనంతరం వాచ్యా నాయక్ తాండా నుండి మర్రిభావి తాండా వరకు నూతన బీటీ రోడ్డు కు శంకుస్థాపన చేశారు. అలాగే రాజాపూర్ మండల కేంద్రంలోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ, ఇరుముడి కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పలువురు ప్రజా ప్రతినిధులతో పాటు రాజాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాలు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వెలుగొముల గ్రామంలో శుక్రవారం శ్రీ లక్ష్మీచెన్న కేశవ స్వామి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాల లో భాగంగా మూడవరోజు యజ్ఞాలు, హెూమాలు, ధన్యాధివాసం, పుష్పాదివాసం, ధనదివాసం, కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ రఘుపతి రెడ్డి గ్రామ సర్పంచ్ అంజమ్మ తెలిపారు గ్రామంలో లక్ష్మీ చెన్నకేశవ స్వామి విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమంలో శనివారం మాజీ మంత్రివర్యులు లక్ష్మారెడ్డి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిలు విగ్రహప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు వారు తెలిపారు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి హాజరవుతున్న భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు భక్తులకు ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు నాగేశ్వర్ గౌడ్ లక్ష్మారెడ్డి సత్యనారాయణ శ్రీధర్ రావు జరుపటి సాయన్న రాజేందర్ రెడ్డి మన్యం మన్యపు రెడ్డి మోహన్ రెడ్డి జగత్ రెడ్డి బాల్రెడ్డి రామ్ రెడ్డి రామకృష్ణారెడ్డి పరుశరాములు రాములు రాంచరణ్ స్వాములతోపాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు శ్రీరామ పూజిత అక్షింతలు విత్తరణ



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న అంకిళ్ల గ్రామపంచాయతీలోని గడపగడపకు శ్రీరామా పూజిత అక్షింతలను వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని గ్రామ పెద్ద టి.సంపత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీరామ పూజిత అక్షంతల విస్తరణ గడప గడపకు భక్తి శ్రద్ధ తో పవిత్రమైన అయోధ్య అక్షింతలు ఎలా వినియోగించుకోవాలని తెలియజేయడం జరిగిందని తెలిపారు. అంతకుముందు గ్రామంలో ఉన్న దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గ్రామస్తులు కృష్ణయ్య, గోపి,బలిజే శేఖర్, సాకలి గోవిందు, జోగు పెంటన్న, గ్రామ యువకులు శివ గౌడు,బలప్ప, మహేందర్, హుసేనప్ప, బాలయ్య, వెంకటమ్మ, ఈడిగి సునంద పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఐజ ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్



**అయిజ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణ పరిధిలోని శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి ఆట స్థలంలో నిర్వహిస్తున్న ఐజ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రశాంతంగా నిర్వహించబడుతుంది మూడవరోజు ఇట్టి టోర్నమెంట్లో ఈనాడు విలేఖరి అయిన నాగరాజు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలు మానసిక ఉల్లాసానికి మరియు శారీరకంగా చురుకుగా ఉండేందుకు దోహదపడతాయి ఇటువంటి క్రీడలను అందరూ ప్రోత్సహించాలని ప్రతి ఒక్కరూ ఆడాలని తెలిపారు. వీరి వెంట టోర్నమెంట్ నిర్వాహకుడు పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి మరియు క్రీడాకారులు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన సంక్షేమం కోసం కృషి చేస్తుంది : సర్పంచ్ రెడ్యానాయక్



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన సంక్షేమ కోసం నిరంతరం కృషి చేస్తుందని సర్పంచ్ రెడ్యానాయక్ తెలిపారు. శుక్రవారం మండలంలో ఉన్న గంగ్య నాయక్ తాండ గ్రామపంచాయతీ లోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో అభయాసం గ్యారంటీల స్వీకరణ కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించారు. మాజీ సర్పంచ్ థావు ర్య నాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, ఎంపీఓ మమ్మద్ హైమద్, పంచాయతీ కార్యదర్శులు నరేష్ గౌడ్, చైతన్య రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి నాయక్, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి దరఖాస్తు చేసుకోండి

### - బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి



**గద్వాల మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి ఈ నెల 10లోగా దరఖాస్తులు చేసుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రరెడ్డి అన్నారు. శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయం డీకే బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ వెనుకబడిన చేతివృత్తుల వారికి అభివృద్ధి కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ఈ నెల 10లోగా జిల్లా లో 18 రకాల చేతి వృత్తులు వారు ఆన్లైన్లో నమోదు చేసుకొని బిజెపి ప్రతినిధులకు కానీ, జిల్లా కార్యాలయం లో కానీ ఇవ్వాలని కోరారు. ఈ పథకానికి సంబంధించి వడ్రంగులు ,పడవ తయారు చేయువారు, కమ్మరులు ,సుత్తి తాళాలు, కుమ్మరులు, శిల్పాలు, రాళ్ల, చర్మకారులు, చెప్పులు కుట్టువారు, తాపీ మేస్త్రి ,గంపలు చాపలు, వలలు తయారు చేయువారు, వీరందరూ అర్హులు. దీనికి కులంతో సంబంధం లేదని అన్నారు. వీరందరూ కేంద్ర ప్రభుత్వం స్కీం అప్లికేషన్ అయిన తర్వాత 5 రోజులు శిక్షణాకాలం లో ప్రతిరోజు 500 రూపాయలు ఇవ్వడంతోపాటు ఏ వృత్తి వారికి 15 వేల రూపాయలు కిట్ ఉచితంగా ఇస్తారని లక్ష నుండి 3 లక్షల రూపాయలు లోను కేవలం 5% వడ్డీతో లోనివ్వనున్నానని ఈ అవకాశాన్ని జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బో టే, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మిర్జాపురం వేంకటేశ్వర రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్, బిజెపి సీనియర్ నాయకులు బలిగేర శివా రెడ్డి, రజక నరసింహ, డబ్బిలేటి నరసింహ,ఢిల్లీ వాలా క్రిష్ణ, వాసు ,సంజీవ్ రెడ్డి ,ఈశ్వర్, వాసు, చెనుగొని పల్లి శ్రీను, ఓంకార్, సద్దలోని పల్లి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## ప్రజాపాలనలో ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి : జడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి



**కోయిలకొండ మేజర్ న్యూస్:** ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో మండలంలో ఉన్న ప్రజలు అభయ స్తం ఆరు గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకోవాలని జడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలో ఉన్న ఖాజీపూర్ గ్రామపంచాయతీలోని సర్పంచ్ కల్పనా బచ్చిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన ప్రజా పాలన అభయాసం గ్యారెంటీల స్వీకరణ కార్యక్రమాన్ని జెడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ, దరఖాస్తు ఫారం జాగ్రత్తగా నింపి ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ జతపరచాలని ఆయన తెలియజేశారు. అదేవిధంగా రేషన్ కార్డు లేని వారు తమ కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని మండలంలో ఉన్న వివిధ గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పిటిసి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం, ఏపీఓ నరసయ్య, భీ0రెడ్డి, బచ్చిరెడ్డి, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్‌యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కు సంబంధించిన క్యాలెండర్‌ను ఐజ మండల విద్యాధికారి నరసింహ, మండల నోడల్ ఆఫీసర్ దయాల్ రాములు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ ల చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పక్షాన నిరంతరము పోరాటం చేస్తున్న సంఘంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉన్నదని అన్నారు. పెండింగ్ లో ఉన్న డిఏ లు పిఆర్సి ఏరియర్లు మరియు ఇతర సప్లమెంటరీ బిల్లులను సత్వరమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేయడం జరిగింది. 317 జీవో ని వెంటనే రద్దు చేయాలని, స్థానికతను ఆధారం చేసుకుని సర్దుబాటు చేయాలని, ఉపాధ్యాయులకు ప్రమోషన్ల తో కూడిన బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నూతనంగా ఏర్పాటు అయినటువంటి పే రివిజన్ కమిషన్ దానికి ఉన్న కాల పరిమితి మేరకు తమ నివేదికను అందించాలని అభిలషించారు. సీ పీ యస్ ను రద్దు చేసి పాత పేన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. నూతనంగా ఎన్నకైన ప్రభుత్వము ఉపాధ్యయ ఫ్రెండ్లీ ప్రభుత్వం అనే పేరును కాకుండా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధి తో వ్యవహరించాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు రాజశేఖర్, హన్మంత్ రెడ్డి, మండల అధయక్షులు సురేష్, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, మండల కమిటీ సభ్యులు అబ్దుల్లా లు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్‌అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవమును ఘనంగా నిర్వహించిన ప్రజాసంఘాల నాయకులు



**అయిజ రూరల్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల పరిధిలోని మేడికొండ గ్రామంలో గత సంవత్సరం 05 వ తారీకు జనవరి నెల 2023 వ సంవత్సరంన ప్రతిష్ట చేసిన అంబేద్కర్ విగ్రహం నేటికీ సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడికొండ మాజీ సర్పంచ్ లక్ష్మీ కాంతారావు హాజరయ్యి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు తెలిపారు అనంతరం లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను గ్రామ గ్రామాన ప్రతి కులానికి తెలియజేయాలని అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దాని యొక్క విలువలు తెలియజేయాలని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న దండోరా నాయకులు ఆంజనేయులు మాదిగ మాట్లాడుతూ భవిష్యత్తులో అన్ని గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలను ప్రతిష్ఠించాలని అంబేద్కర్ అందించిన సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూడాలని అలాగే అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికి తెలియాలని వాటి కొరకు ప్రతి ఒక్కరు పరితపించి వారిని నెరవేర్చాలని కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నాగరాజు మాదిగ, పులికల్ దేవరాజు మాదిగ, మేడికొండ మహేష్ ,మల్లన్న ,దేవరాజు మరియు దండోరా నాయకులు అంబేద్కర్ అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజాపాలన రిజిస్టర్‌లను పక్కగా నిర్వహించాలి - అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ప్రజాపాలన రిజిస్టర్లను పక్కగా నిర్వహించాలని కలెక్టర్ జి.రవినాయక్ ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అయన జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 3వవార్డు, 27వ వార్డులలో నిర్వహించిన ప్రజా పాలన వార్డు సభలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 3వ వార్డు పరిధిలోకి వచ్చే సరస్వతినగర్‌కాలనీ వార్డు సభలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన సందర్భంగా స్వీకరిస్తున్న దరఖాస్తులకు సంబంధించిన రిజిస్టర్లు కౌంటర్లవారీగా పక్కాగా నిర్వహించాలని చెప్పారు. అన్ని కౌంటర్లకు ప్రత్యేక రిజిస్టర్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్‌లో కమిషనర్ మహమూద్ షేక్‌ను ఆదేశించారు. ఇంద్రనగర్ కాలనీలోని వార్డు సభకు హాజరై అక్కడ ఏర్పాటు చేసిన క్యూలైన్లు, రిజిస్టర్ల నిర్వహణ, దరఖాస్తుల స్వీకరణ వంటివి తనిఖీ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటీలకు సంబంధించిన కౌంటర్లతోపాటు, సాధారణ కౌంటర్లు ఏర్పాటు చేసిన విషయాన్ని ప్రజలకు అయోమయం లేకుండా ఎప్పటికప్పుడు పబ్లిక్‌అడ్రస్ సిస్టం ద్వారా తెలియజేస్తూ ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన 27వ వార్డులో ఏర్పాటు చేసిన కౌంటర్లు, వార్డు పరిధిలోకి వచ్చే కుటుంబాలు, ఆ కౌంటర్ల ఇన్చార్జిల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాగా జిల్లా కలెక్టర్ వెంట జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ ప్రత్యేక అధికారి, జెడ్పిసిఓ జ్యోతి, మున్సిపల్ కమిసనర్ మహమూద్ షేక్, 27వ వార్డు కౌన్సిలర్ విజయకుమార్, 10వ వార్డ్ కౌన్సిలర్ కే. రాజు, 18వ వార్డు కౌన్సిలర్ ఎండి రహీముద్దీన్ తదితరులు ఉన్నారు.

## స్టేట్ యూత్ ఫెస్టివల్‌లో ప్రతిభ చాటాలి - జిల్లా కలెక్టర్ బి.ఎమ్ సంతోష్



**గద్వాల మేజర్‌న్యూస్:** హైదరాబాద్‌లో జరిగే స్టేట్ యూత్ ఫెస్టివల్ లో జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలానికి చెందిన కేజీబీవీ విద్యార్థినీలు సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ చాటి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి.ఎమ్ సంతోష్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ చాంబర్‌లో స్పోర్ట్స్ ఇంచార్జి అధికారులకు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు హైదరాబాద్, మాదాపూర్ లోని శిల్పారామంలో శనివారం 6న జరగబోయే స్టేట్ యూత్ ఫెస్టివల్ లో మంచి ప్రదర్శన ఇవ్వాలని అన్నారు. ఉండవల్లి కేజీబీవీ విద్యార్థులకు ఈ సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. యూత్ ఫెస్టివల్లో పాల్గొనబోయే 60 మంది విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర రాజధానిలో జరుగుతున్న స్టేట్ యూత్ ఫెస్టివల్లో జోగుళాంబ గద్వాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. జిల్లా క్రీడా అధికారి ఆనంద్, కేజీబీవీ ఇంఛార్జ్ అరుణతార, తదితరులు ఉన్నారు.

## ఆపద్బాంధవుడుల ఆదుకుంటున్న ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణానికి చెందిన జాబర్ అనే వ్యక్తి అనారోగ్యంతో గత కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. శుక్రవారం తాండ్ర గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఆశాదీప్ రెడ్డి విషయం తెలుసుకొని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తక్షణసాయంగా 25 కేజీల బియ్యం, 5వేల రూపాయల నగదును తన అనుచరుల ద్వారా బాధిత కుటుంబానికి అందజేశారు, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు, బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించడం జరిగిందన్నారు, కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి పార్టీ అని, పేద ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు, నియోజవర్గ పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన తనకు తోచిన సాయం అందిస్తూ నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్న యువ నాయకుడు ఆశాదీప్‌రెడ్డి అనివారి పేర్కొన్నారు, ఆపద్బాంధవుడుల పేదలను ఆదుకుంటున్నారన్నారు, ఈ కార్యక్రమంలో హరీష్, సందీప్, ఆంజనేయులు, నందు యాదవ్, మహేష్, అరుణ్ తదితరులు ఉన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జూపల్లి



**కొల్లాపూర్/నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలనలో దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీల పథకాల ప్రయోజనాలను ప్రజలకు అందించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు ప్రధానమైన స్కీములు అమలు చేశామని, మిగతా వాటిని కూడా అమలు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రతీ నెలలో 15 రోజుల పాటు కొల్లాపూర్ నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని, ప్రతీ ఇంటికి తిరుగుతూ ప్రతి ఒక్కరినీ కలిసి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని హామీనిచ్చారు. సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. నిజాయితీ, నిబద్ధతో పని చేసి ప్రజల మనసు గెలుచుకుంటానని పేర్కొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి





**మూసాపేట్ మేజర్ న్యూస్ :** మండలం నిజాలాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్రామ సభలో శుక్రవారం దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి (%+వీ=%) పాల్గొన్నారు. గ్రామస్తులు ఎమ్మెల్యేగా గెలిచాక మొదటిసారిగా గ్రామానికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో ప్రచారంలో కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో తెలిపిన 6 పథకాల గురించి ఎవరు అధైర్య పడవద్దని కచ్చితంగా త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను చేకూరుస్తుందని తెలిపారు. మొదటిది ప్రమాణ స్వీకారం చేసిన రెండు రోజులకే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోగ్యశ్రీ మహిళలకు ఉచిత బస్సు రెండు పథకాలను నెరవేర్చారు. మిగతా హామీలు కూడా తొందరలోనే నెరవేరుస్తామని ఎమ్మెల్యే గ్రామ ప్రజలకు తెలియజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు ఫామ్ నింపి అధికారులకు ఇవ్వాలని అన్నారు రేపు చివరి రోజు కనుక ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకొని ఉండాలి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు గ్రామ సర్పంచ్, తాసిల్దార్ బ్రహ్మంగౌడ్, ఎంపీడీవో స్వరూప, ఎంపీ సరోజ, ఏవో రాజేందర్రెడ్డి, గ్రామ కార్యదర్శి, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, ఎంపిటిసి గోవర్ధన్ , రామచందర్, నారాయణ, మురళి, రాములు హరీష్, గంగపురి, శ్రీనివాస్, రెడ్డి ,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## ధరఖాస్తు ఫారాలను డిజిటలైజేషన్ పకడ్బందీగా చేయాలి : కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజల నుంచి స్వీకరించిన అభయహస్తం దరఖాస్తు ఫారాలను డిజిటలైజేషన్ చేసే ప్రక్రియను అత్యంత పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆరు గ్యారంటీల అమలుకు గాను ప్రజాపాలన కార్యక్రమం ద్వారా డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు స్వీకరించడం జరుగుతుంది. ఈ అభయహస్తం దరఖాస్తులను ఆన్ లైన్ పోర్టల్ లో డిజిటలైజేషన్ చేసేందుకు వనపర్తి జిల్లాలో దాదాపు 500 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించి శుక్రవారం ఉదయం ఐ డి. ఓ.సి ప్రజావాణి హాల్లో మాస్టర్ ట్రైనర్ ల ద్వారా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డేటా ఎంట్రీ ఆపరేటర్లకు స్పష్టమైన అవగాహన, దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ డేటా ఎంట్రీ ఆపరేటర్లు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఏవిధంగా నమోదు చేయాలి, నమోదు చేసేటప్పుడు ఎటువంటి సాంకేతిక సమస్యలు వస్తాయి అనే విషయాలు ఒకటికి రెండుసార్లు మాస్టర్‌ట్రైనర్‌ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. అణువంత అనుమానం ఉన్న నివృత్తి చేసుకోవాలి తప్ప ఎట్టి పరిస్థితిలో తప్పులు చేయవద్దని తెలియజేశారు. ముఖ్యంగా డాటా ఎంట్రీ అనేది చాలా ఖచ్చితత్వంతో ఉండాలని, దరఖాస్తు దారుడు ఏది నమోదు చేసి ఉంటే అదే వివరాలు నమోదు చేయాలి తప్ప స్వంత ఆలోచనలతో నింపవద్దని ఆదేశించారు. ప్రతి డాటా ఎంట్రీ ఆపరేటర్ కు ఒక ప్రత్యేకమైన యూజర్ ఐడి ఇవ్వడం జరుగుతుందనీ అట్టి యూజర్ ఐ డి నుండి మాత్రమే డాటా నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఆధార్ నమోదు మాత్రం ఒక వేళ దరఖాస్తుదారులు తప్పు గా నమోదు చేసి ఉంటే దరఖాస్తు ఫారం తో జతపరచిన జిరాక్స్ ప్రతిని పరిశీలించి సరైన ఆధార్ నెంబర్ నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తులో ఏదైతే సంక్షేమ పథకాలు కావాలి అని టిక్ చేశారో అవి మాత్రమే నమోదు చేయాలని ఎట్టిపరిస్థితుల్లో వ్యత్యాసం రావడానికి వీలు లేదన్నారు. దరఖాస్తు పూర్తి చేసిన తర్వాత వచ్చే యునిక్ నెంబరు ను దరఖాస్తు పై రాసి తన పేరు, మొబైల్ నెంబర్ సైతం నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఏదైనా పొరపాట్లు జరిగితే డాటా ఎంట్రీ చేసిన ఆపరేటర్ మాత్రమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. డిజిటలైజేషన్ ప్రక్రియను ఈరోజు మధ్యాహ్నం నుండి ప్రారంభం అవుతుందని, జనవరి, 13 లోగా ఇచ్చిన దరఖాస్తులు మొత్తం ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. గ్రామపంచాయతీ లేదా మున్సిపాలిటీ నుండి ఎన్ని దరఖాస్తులు తీసుకుంటారో అన్ని దరఖాస్తులు జాగ్రత్తగా డేటా ఎంట్రీ పూర్తి చేసిన అనంతరం తిరిగి అప్పగించాల్సి ఉంటుందన్నారు. మాస్టర్ ట్రైనర్ శంకర్ ఫారాలను ఏవిధంగా డిజిటలైజేశన్ చేయాలో ఎల్. ఈ డి. ప్రొజెక్టర్ ద్వారా డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్. తిరుపతి రావు, జిల్లా అధికారులు, మాస్టర్ ట్రైనర్ లు శంకర్, విజయ్ కుమార్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి : తపస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డిని తపస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ కోరారు శుక్రవారం ఎమ్మెల్యేను కలిసి పాఠశాల నెలకొన్న సమస్యలకు సంబంధించిన వినతి పత్రాన్ని అందజేశారు. మండలంలోని పలు పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు స్కావెంజర్ల నియామకంఅత్యవసరమని అదేవిధంగా చాలా రోజులుగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. అంతకుముందు తపస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.తపస్ నేతలు ఎమ్మెల్యే కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట జిల్లా బాధ్యులు జగదీశ్వర్ రెడ్డి, తపస్ మండల అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, రవికుమార్, నాయకులు లక్ష్మీకాంత్, దేవేందర్ రెడ్డి, కళ్యాణి, సంధ్య, రాజు నాయక్, రవీంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లిని కలిసిన రైస్ మిల్లర్లు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జూలూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో రైస్ మిల్లర్లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువతో ఘనంగా సత్కరించారు. రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలు మంత్రితో చర్చించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్ నవీన్ కుమార్, పాపిశెట్టి శ్రీను, గోపి రెడ్డి రాంరెడ్డి, గోవింద్ కృష్ణయ్య, కంది ప్రవీణ్, విజయ్, దుగ్గి వెంకటేష్, తిరుపతయ్య యాదవ్, రాజు, కృష్ణయ్య, సాయిరాజ్, వజ్ర లింగం శేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## అయోధ్య శ్రీరాముని అక్షతలు పంపిణీ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఈనెల 22న జరగబోయే అయోధ్య శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఆర్ఎస్ఎస్ నాయకులు కిషోర్ ఆధ్వర్యంలో శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని గాంధీ నగర్ కాలనీలో అయోధ్య శ్రీరాముడి అక్షతలను హిందూ సంఘ ప్రతినిధులు, శ్రీరాముని భక్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 5వందల సంవత్సరాల హిందువుల కళ నెరవేరబోతున్న సందర్భంగా దేశం మొత్తం పండుగ వాతావరణం నెలకొందన్నారు. శ్రీరాముని భజన కీర్తనలతో ఇంటింటికి పంచుతూ ప్రతిష్ట జరిగే రోజు హిందువులంతా ఇంట్లో పూజా కార్యక్రమాలతో పాటు భక్తి కీర్తనలు ఆలకించాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మొగిలి పార్వతి, నాయకులు వివేకానంద, రాజేందర్, రవి గౌడ్, నరసింహ, శివ, భాగ్యమ్మ, చింటూ,తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డికి ఘన సన్మానం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డిని శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు జూలూరి రమేష్ బాబు, మాజీ అధ్యక్షుడు అకీమ్ రాజేష్, పలు రైస్ మిల్లర్లు శుక్రవారం ఎమ్మెల్సీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో పాపిషెట్టి శ్రీనివాస్, గోపిరెడ్డి రామ్ రెడ్డి, కంది ప్రవీణ్, గందం బుచ్చిలింగం, గోవిందు కృష్ణయ్య, పోల రాజు, ఎడ్ల నరేష్, తిరుపతయ్య, పోల విజయ్, దుగ్గి వెంకటేష్, చిగుళ్ల పల్లి మహేష్, దేవేందర్ తదితరులు ఉన్నారు.

## రేపు ప్రజా స్వామ్య పునరుద్ధరణపై ఉపన్యాసం

**గద్వాల మేజర్‌న్యూస్:** పట్టణంలోని కృష్ణవేణి చౌరస్తాలోని టిఎన్జీఓ భవనంలో ప్రజా స్వామ్య పునరుద్ధరణపై ఉపన్యాసం ఉంటుందని ప్రతి ఒక్కరు హాజరు కావాలని పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఇక్బాల్ పాషా, కో కన్వీనర్ హనుమంతు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి పాలమూరు అధ్యయన వేదిక అధ్యక్షులు ప్రొఫెసర్ హరగోపాల్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు. సమాజం ముందడుగు వేయ డానికి ప్రజాస్వామ్యం మొదటి షరతు.. అందుకోసం ఏమి జరగాల్సిన అవసరం ఉందో చర్చ జరగాలని ఈ ఉపన్యాసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలమేలు కోసం, అందరూ కలిసి మెలిసి జీవించే గౌరవ ప్రద సమాజం కోసం కృషి చేద్దాంమని, ఆ కృషి లో భాగంగా జరుపుతున్న ఈ కార్యక్రమంలో అందరూ తప్పని సరిగా ఆదివారం సాయంత్ర 4 గంటలకు సకాలంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శంకర్ ప్రసాద్ పై సస్పేషన్ ఎత్తివేత

### - సీఎం రేవంత్ రెడ్డి, మల్లురవి, చిన్నారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపిన తైలం శంకర్ ప్రసాద్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శంకర్ ప్రసాద్ పై సస్పేషన్ వేటు ఎత్తివేసింది. 2022 డిసెంబర్ 12 న శంకర్ ప్రసాద్ ను కాంగ్రెస్ క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు చిన్నారెడ్డి పార్టీ నుంచి తొలగించారు. అయితే, శంకర్ ప్రసాద్ తనపై ఉన్న సస్పేషన్ ను ఎత్తివేయాలని టీపీసీసీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడేంట్ మహేష్ గౌడు, టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం ఉపాధ్యక్షులు నిరంజన్ లకు తిరిగి కాంగ్రెస్ పార్టీ లో కి తీసుకోవాలని శంకర్ ప్రసాద్ కోరారు. వారు అందుకు అనుగుణంగా స్పందిగ శంకర్ ప్రసాద్ ను పార్టీ లో తీసుకోవాలని ఆదేశించారు. దాంతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు చిన్నారెడ్డి ఈనెల 2న కాంగ్రెస్ పార్టీ లో శంకర్ ప్రసాద్ పై ఉన్న సస్పెన్షన్ ఎత్తి వేసి పార్టీ లోకి తీసుకున్నారు. తిరిగి పార్టీ లోకి తీసుకోవడం పట్ల శంకర్ ప్రసాద్ ఆనందం వ్యక్తం చేశారు.రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పెద్దల ఆదేశానుసారం వనపర్తి నియోజకవర్గంలో విభేదాలు వీడి అందరూ కలిసికట్టుగా పనిచేస్తామని టీపీసీసీ డెలిగేట్ సభ్యులు శంకర్ ప్రసాద్ చెప్పారు. రాబోయే పార్లమెంటు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలు ఏకతాటిపై ఉండి విభేదాలు వీడనాడి కాంగ్రెస్ పార్టీ కి పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. గతంలో జరిగిన సంఘటన లు మరిచిపోయి కొత్త సంవత్సరం నుంచి అందరం కలిసి పార్టీ కి పని చేస్తామని ఆయన చెప్పారు. మాజీ మంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రమ శిక్షణ కమిటి ఛైర్మన్ చిన్నారెడ్డి , రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు, మాజీ మహిళ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధనలక్ష్మి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డి శేఖర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హైదరాబాదులో భేటి కావడం జరిగిందన్నారు. గతంలో కూడా వనపర్తి లో కాంగ్రెస్ జెండా ఎగరాలనే ఉద్దేశ్యం తో మేము ముందుకు సాగమని, ఇకముందు కూడా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం అందరిని కలుపుకొని ముందుకు వెళ్తామని ఆయన చెప్పారు.

# సీఎం రేవంత్ రెడ్డి పై కిషన్ రెడ్డి విమర్శలు తగవు

### - ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన రేవంత్ రెడ్డి - టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి



**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్:** ఇతర పార్టీలతో పొత్తు ఉంటేనే గెలిచే రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి పై విమర్శలు చేయడం తగదని టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ జీవితం ప్రజా సమస్యలపై పోరాడిన చరిత్ర అని గుర్తు చేశారు. మిడ్జిల్ మండలంలో స్వతంత్ర అభ్యర్థిగా జడ్పిటిసి గా గెలిచి, ఎమ్మెల్యేగా, ఎంపీగా ప్రజా సమస్యల గొంతుగా చట్టసభలలో లేవనెత్తిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని అన్నారు. బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కిషన్ రెడ్డి తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ ఒక సింబల్ పై గెలవలేదని ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకుని గెలిచిన చరిత్ర మీదన్నారు. టిపిసిసి అధ్యక్షుడిగా అయి రెండు సంవత్సరాల కాలంలో పార్టీని అధికారంలోకి తెచ్చి ముఖ్యమంత్రి అయిన చరిత్ర రేవంత్ రెడ్డిది అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై విచారణకు ఎందుకు ఆదేశించడం లేదని అడగడం విడ్డూరంగా ఉందనీ, గతంలో అనేక సార్లు రాతపూర్వకంగా కేంద్ర మంత్రులకు ,కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదులు చేసిన కేసీఆర్ మెప్పుకోసమే మీ ప్రభుత్వం విచారణకు ఆదేశించలేదని విమర్శించారు. తెలంగాణ ఎన్నికలలో బీసీ వాదం ముందుకు తెచ్చి బీసీ అభ్యర్థులను పోటీలో నిలిపి చివరకు గెలిపించుకోలేకపోయారని అన్నారు. సమావేశంలో జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు సుభాష్ ఖత్రి, గోపాల్ రెడ్డి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించడమే మోడీ లక్ష్యం





**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని రాణిపేట గ్రామంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నోడల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు , మరియు గ్రామ సర్పంచి నిరంజన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ఈనెల 10వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెనుకబడిన చేతివృత్తుల వారికి అభివృద్ధి కోసం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ప్రతినిధులు. కార్పెంటర్ వడ్రంగి ఉప్పరి కమ్మరి మంగలి చాకలి కుమ్మరి వీరందరూ కేంద్ర ప్రభుత్వం స్కీం అప్లికేషన్ అయిన తర్వాత మూడు రోజులు శిక్ష అయిన కాలంలో ప్రతిరోజు 500 రూపాయలు ఇవ్వడంతో పాటు ఏ వృత్తి వారికి 15 వేల రూపాయల కి కచ్చితంగా ఇస్తారని లక్ష నుండి మూడు లక్షల రూపాయలలోనూ కేవలం ఐదు శాతం వడ్డీతో లోడ్ ఇవ్వబడునున్నామని ఈ అవకాశాన్ని నిరుపేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. వీరందరూ కేంద్ర ప్రభుత్వం స్కీం అప్లికేషన్ అయిన తర్వాత 3 రోజులు శిక్షణాకాలం లో ప్రతిరోజు 500 రూపాయలు ఇవ్వడంతోపాటు ఏ వృత్తి వారికి 15 వేల రూపాయలు కిట్ ఉచితంగా ఇస్తారని లక్ష నుండి 3 లక్షల రూపాయలు లోను కేవలం 5% వడ్డీతో లోనివ్వనున్నానని ఈ అవకాశాన్ని నిరుపేదలందరు సద్వినియోగం చేసుకోగలరని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేఖర్ రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వాసుదేవ్, భాస్కర్, నాయకులు భీమయ్య శ్రీశైలం గౌడ్ నవీన్ వెంకటయ్య మరియు గ్రామ ప్రజలు ,తదితరులు ఉన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చెయ్యాలి

### - అదనపు కలెక్టర్ లోకల్ బాడీ కుమార్ దీపక్





**అచ్చంపేట అర్బన్ మేజర్‌న్యూస్ :** అచ్చంపేట డివిజన్ పరిధిలో ఉన్న అన్ని మండలాలు .గ్రామపంచాయతీ. ఉపాధి హామీ కంప్యూటర్ ఆపరేటర్లు. పంచాయతీరాజ్ టైపిస్టులు. ఐకెపి కంప్యూటర్ ఆపరేటర్లు కొంతమంది పంచాయతీ కార్యదర్శులకు గత నెల 28వ తేదీ నుంచి ఆరవ తేదీ వరకు తీసుకున్నటువంటి ప్రజా పాలన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయటం నిమిత్తము రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన టిఓటిల ద్వారా మండల పరిషత్ కార్యాలయం అచ్చంపేట నందు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని డివిజనల్ పంచాయతీ అధికారి కె వెంకటయ్య తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ కుమార్ దీపక్ హాజరై మాట్లాడారు ఈరోజు మధ్యాహ్నం నుంచి జనవరి 15వ తేదీ వరకు వచ్చిన దరఖాస్తులన్నీ సక్రమ పద్ధతిలో ఆన్లైన్ లో ఎంటర్ చేయాలని ఎంటర్ చేసే విషయంలో ఎలాంటి తప్పులు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు ఎవరైతే దరఖాస్తుదారుడు తామిచ్చిన దరఖాస్తులో ఏవైతే పూర్తి చేయబడిన వాటిని ఆన్లైన్లో ఎంటర్ చేయాలని ఆదేశించడం జరిగినది రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన శిక్షకులు అంజి, సాయి కీర్తన్ శిక్షణ ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు .పదర ఎంపీడీవో శంకర్ నాయక్. అన్ని మండలాల కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
6 జనవరి 2024

## మృతురాలి కుటుంబానికి మాజీమంత్రి ఆర్థిక సహాయం

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి మండలం అచ్చుతాపురం గ్రామ సీనియర్ బిఆర్ య స్ కార్యకర్త అర్జునయ్య భార్య బాలమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఫోన్ ద్వారా అర్జునయ్యను పరామర్శించారు.అంతే కాకుండా అంత్యక్రియల కోసం రూ: 5 వేలు ఆర్థక సహాయంగా పంపించారు. ఈ దుఃఖ సమయంలో గుండే దైర్యం చేసుకుని వుండాలని అర్జున్నయ్యకు మంత్రి నిరంజన్ రెడ్డి చెప్పారు. గ్రామ సర్పంచ్ శారదా అషన్న నాయుడు, మండల యువత అధ్యక్షులు చిట్యాల. రాము, గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీను,చందాపుర్ కురుమూర్తిలు నివాళ్లర్పించిన వారిలో ఉన్నారు.

## మృతిరాలి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి మున్సిపల్ లోని 12వ వార్డుకు చెందిన ఏర్పుల జమ్మలమ్మ శుక్రవారం మృతి చెందారు. విషయాన్ని ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకవెళ్లారు. మానవతా దృక్పథంతో ఎమ్మెల్యే స్పందించి అంత్యక్రియల కోసం రూ:5వేలు మృతుని కుటుంబ సభ్యులకు పంపించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమక్షంలో బాధ్యత కుటుంబానికి డబ్బులు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ 12 వార్డు అధ్యక్షులు గొడుగు రామకృష్ణ, ఉపాధ్యక్షులు మల్లిపెద్ది భాస్కర్, సింగిల్ విండో డైరెక్టర్ రొట్టెల అంజి, సీనియర్ నాయకులు దేశెట్టి రాములు, పెండెం కురుమూర్తి (ఆటో), మాజీఅధ్యక్షులు కొత్త గోళ్ళ శ్రీనివాసులు, మాజీ మండల యూత్ అధ్యక్షులు బండి రాజు, మాల మన్యం, అంబటి రమేష్ లు నివాళ్లుర్పించిన వారిలో ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన మాజీమంత్రి చిన్నారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** వనపర్తి పట్టణం 4వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి బొడ్డుపల్లి కొండన్నఅనారోగ్యం తో శుక్రవారం మరణించారు.ఈ విషయం మాజీమంత్రి డాక్టర్ చిన్నారెడ్డి దృష్టి కి పట్టణ కాంగ్రెస్ నాయకులు తీసుకపో యారు.ఆయన వెంటనే స్పందించి అతని కుమారుడు ఆదిత్యారెడ్డి కి చెప్పారు. ఆయన మానవతా దృక్పథం తో మృతుడి కుటుంబానికి రూ: 3 వేలు ఆర్థిక సహాయం కింద పంపారు. అదే విధంగా మృతుడి కుటుంబానికి ప్రభుత్వం పరంగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు చేస్తామని మాజీ డిసిసి అధ్యక్షుడు తైలం శంకర్ ప్రసాద్, డిసిసి కార్యదర్శి రాగి వేణు, ఫిషర్ మెన్ చైర్మన్ నందిమల్ల యాదయ్య, నాలుగో వార్డ్ కౌన్సిలర్ పద్మ పరశురాం, బొడ్డుపల్లి పరుశరాం, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, ఉండే కోటి శ్రీకాంతు, మన్నెంకొండ, నరసింహ,కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళ్లర్పించారు.

## ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోండి




**కొత్తపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయస్తం లో భాగంగా 6 గ్యారంటీలకు అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పెద్దాపూర్ ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ సర్పంచ్ మేకల పద్మమ్మ,జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, ఎంపీపీ విజయలక్ష్మి సంజీవ, పీఏసీ చైర్మన్ నర్సిములు, ఎంపీటీసీ లక్ష్మి, ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ అచ్చన్న, అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు యాంత్రికరణ పద్ధతులు పాటించాలి

### - నూతన వంగడాలతో పంటలు వేయాలి - రైతులకు పంటలపై అవగాహన అవసరం

### - వేరుశనగ పంట తీసే యంత్ర ప్రదర్శన - వ్యవసాయ శాస్త్రవేత్తల వెల్లడి







**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** రైతులు యాంత్రికరణతో పంటలు సాగు చేసుకోవాలని పాలెం వ్యవసాయ క్షేత్ర నూనె గింజల ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వాణిశ్రీ తెలిపారు.శుక్రవారం మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామంలో క్షేత్ర ప్రదర్శన లో భాగంగా పాలెం మరియు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వేరుశెనగ పంట పీకే యంత్రాన్ని ప్రదర్శన తోపాటు రైతుల అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని ఆమె సూచించారు.ప్రతిసారి వరి పంట సాగు చేయడం వల్ల భూమిలోని సత్తువ తగ్గుతుందని తద్వారా తెగుళ్లు వచ్చే ప్రమాదం ఉందన్నారు.రైతులు పంట మార్పిడి చేయడం వల్ల తెగుళ్లను దూరం చేస్తూ అధిక దిగుబడి సాధించుకోవచ్చని ఆమె తెలిపారు. రైతన్నలు ఆధునిక పద్ధతులు సాగు చేసుకోవడం వల్ల అధిక దిగుబడి పొందవచ్చని ఆమె సూచించారు. పంటల్లో రసాయన ఎరువులను తగ్గించి కాంప్లెక్స్ ఎరువులను వాడాలని ఆమె తెలిపారు.నేల స్వభావాన్ని బట్టి పంటలు సాగు చేసుకోవాలన్నారు.ఆధునిక యంత్రాలతో వ్యవసాయం చేయడం వల్ల పెట్టుబడి భారం తగ్గి అధిక లాభాలను పొందవచ్చని వ్యవసాయపరుల మరియు యంత్రాల శాస్త్రవేత్త డాక్టర్ శ్రావణ్ కుమార్ తెలిపారు.విత్తనాలను పరిశోధన కేంద్రం నుంచే కొనుగోలు చేసుకోవాలని, రైస్ మిల్లర్లను ఆశ్రయించవద్దని వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు.వ్యవసాయ పద్ధతులపై రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు.రైతుల అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.అనంతరం వేరుశనగ పంట పీకే యంత్రాన్ని నాగరాజు అనే రైతు పొలంలో రైతుల సమక్షంలో ప్రదర్శన ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ విజయలక్ష్మి, కే స్రవంతి, నవత, మస్తానయ్య ,ఏవో రాజేష్ కన్నా, ఏ ఈ ఓ లు సంతోష్, అనిల్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పాటుపడతా

### - తపస్ క్యాలెండర్ ఆవిష్కరణలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ ఉపాధ్యాయుల సమస్యలను శాసనసభలో ప్రస్తావిస్తానని ముఖ్యమంత్రికి విన్నవిస్తానని వారి సమస్యలు పరిష్కారం కోసం పాటుపడతానని మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం మక్తల్ కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తరపున ఎమ్మెల్యేను కలిసి సన్మానించారు. తదనంతరం జరిగిన 2024 క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడుల పటిష్టత కోసం కృషి చేస్తానని తెలియజేశారు. ఉపాధ్యాయులకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ నా వంతు సహకారం తప్పకుండా అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర నాయకులు నాయకులు గుంపు బాలరాజ్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణారెడ్డి నరసింహ 317 జీవో గురించి, సిపిఎస్ రద్దు, పెండింగ్ బిల్లుల సమస్యలను ఎమ్మెల్యేకి వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భీం రెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు రవీందర్, నరసింహ, రాకేష్, రామ్మోహన్ జిల్లా నాయకులు నాగార్జున, వెంకట్ రాములు,నర్సింహులు నర్సిరెడ్డి,సురేష్,నరేష్,శ్రీశైలం, రామాంజనేయులు ,లక్ష్మినారాయణ, డి వెంకట్ రాములు,శిరీష,రమా మహేశ్వరి,శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## చేపలవేటకువెళ్లి చెరువులో గల్లాంతైన వ్యక్తి మృతదేహం లభ్యం





**రేవల్లి మేజర్ న్యూస్ :** తల్పునూర్ గ్రామ పరిధిలోని రామసముద్రం చేపల వేటకు వెల్లి చెరువులో రెండు రోజులు క్రితం గల్లాంతైన వ్యక్తి మృతదేహం లభించింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం తల్పునూరు గ్రామానికి చెందిన వడ్డే నరసింహ 51 (సం) అనే వ్యక్తి యొక్క కుటుంబ సభ్యులు రెండు రోజుల క్రితం వేరే గ్రామానికి బంధువుల పెళ్లికి వెళ్ళగా ,నరసింహ ఒక్కడే ఇంటి దగ్గర ఉన్నాడు,పెళ్లికి వెళ్ళన వారు బుధవారం వచ్చి చూడగా ఇంటి దగ్గర నరసింహ కనబడలేదు,రాత్రి కి కూడా ఇంటి కి రాకపోవడం తో గురువారము కుటుంబసభ్యులు,బంధువులు తమ వ్యవసాయ పొలం దగ్గర, గ్రామ పరిసర ప్రాంతంలో వెతక ఎక్కడ ఆచూకీ లభించలేదు, చేపల వేటకు వెళ్లినట్టు తెలుసుకుని,గ్రామ సమీపంలోని రామసముద్రం చెరువు దగ్గరకు వెళ్ళగా అక్కడ నరసింహ యొక్క దుస్తులు చెప్పులు ఫోన్ కనబడగా అటు ఇటు వెతికారు, ఎక్కడ అచూకీ లభించలేదు, చివరగా కుటుంబ సభ్యులు చేపల వేట కోసం వల వేసే క్రమంలో చెరువులో గల్లంతఇనట్టు నిర్ధారించుకొని, రేవల్లి పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. వారు వచ్చిన తర్వాత గ్రామస్తులు సహాయంతో చెరువులో వెతకగా ఎలాంటి ఆచూకీ లభించలేదు,అప్పటికే చీకటి కావడంతో గాలింపు చర్యల ప్రయత్నం విరమించారు. శుక్రవారం నాడు ఉదయం పోలీసు వారి సూచనల మేరకు నాగర్ కర్నూల్ రెస్క్యూటీమ్ వారు వచ్చి చెరువులో గాలించగా చెరువులో నరసింహ మృతదేహం దొరికింది. ఈ విషయమే స్థానిక ఎస్సై శివకుమార్ వివరణ కోరగా తల్పునూరు గ్రామానికి చెందిన వడ్డే నరసింహా అనే వ్యక్తి చేపల వేట నిమిత్తం చెరువులోకి వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోవడం జరిగిందని, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని చెప్పారు. వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం చేసిన అనంతరం నరసింహ మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతదేహం గాలింపు చర్యలు మీనా రెడ్డి (ఎఫ్ ఎస్ ఐ) ఆధ్వర్యంలో శ్రీవర్ధన్ రెడ్డి, కృష్ణమూర్తి, కురుమూర్తి, కే రాజు, డి నాగేష్, పాల్గొన్నారు.

## ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోండి



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయస్తంలో భాగంగా 6 గ్యారంటీలకు అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, బుక్ కీప్పర్స్, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరు ఆరు గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకోండి : ఎంపీడీవో ఆంజనేయులు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయ హస్తం 6 గ్యారంటీలకు అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటాపూర్ 324, జంగారెడ్డిపల్లి 275, తర్నికల్ తండ 313, బెక్కర 211 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు వెంకటేశ్వర్లు, ఎంపిఓ దేవేందర్, పంచాయతీ కార్యదర్శులు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## ఏఐసీసీ సంపత్‌ను కలిసిన జడ్పిటిసి




**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** వడ్డేపల్లి మండల జడ్పిటిసి కాశపోగురాజు నూతన సంవత్సరం శుభ సందర్భంగా అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ని హైదరాబాదులోని తన నివాసంలో కలిసి పూల మొక్కతో ఏఐసీసీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం ఏదుట్ల స్కూల్ కాంప్లెక్స్ ఆవరణలో టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ ఇన్చార్జి హెచ్ఎఫ్ మధు ఏమో మహానంది సీఎంఓ యుగంధర్ టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ఎండి హమీద్ ఆవిష్కరించారు. గోపాలపేట మండల అధ్యక్షుడు గంగన్న సూరయ్య రేవల్లి మండల అధ్యక్షుడు రాములు యాదవ్ కథలు పాల్గొన్నారు.

## బాధ కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రానికి చెందిన బత్తుల దశరథంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే 5000 రూపాయలను పంపించగా మండల కాంగ్రెస్ నాయకులు అందజేశారు అంటున్నాడు మండల ఇన్చార్జి సతశిలారెడ్డి శివన్న ఉపాధ్యక్షుడు నాగ శేషు యాదవ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి బాల పి రు బాలయ్య వాట్సప్ దే వెంకటయ్య ఉప్పరి యాదగిరి ధన్వాడ నాగరాజు మేస్త్రి శివ పూలరాజు మెకానిక్ శంకర్ ఆంజనేయులు.

## ప్రభుత్వం తక్షణమే ఉపాధ్యాయ పదోన్నతులు ఇవ్వాలి : టీఎస్ యుటిఎఫ్



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ పదోన్నతులు వెంటనే ఇవ్వాలని తెలంగాణ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యుటిఎఫ్) జిల్లా అధ్యక్షులు ఎన్ వెంకటేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ సంఘం క్యాలెండర్ ను ధర్మాపూర్ ఉన్నత పాఠశాల ఆవరణలో ధర్మాపూర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణయ్య, కోడూరు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరమ్మ టీఎస్ యుటిఎఫ్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు 8 సంవత్సరాలుగా పదోన్నతులు లేక ఒకే క్యాడర్ లో పదవీ విరమణకు దగ్గరగా ఉన్నారని తీరా ఇప్పుడేమో టెట్ అర్హత ఉండాలంటూ ఆందోళనకు గురి చేస్తున్నారని తెలిపారు. టెట్ నుండి మినహాయింపునిచ్చి ఉపాధ్యాయ పదోన్నతులు కల్పించాలని కోరారు.

## 9న పియూలో రక్తదాన శిబిరం

### - రక్తదాతలు - ప్రాణదాతలు : డా కె.ప్రావీన



**మహబూబ్‌నగర్ పియుమేజర్‌న్యూస్:** బ్లడ్ డొనేషన్ క్యాంపు పై శుక్రవారం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాకె.ప్రవీణ సమావేశం ఏర్పాటుచేశారు. ఈనెల 9న పాలమూరు యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్‌సెల్ అండ్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ పీజీ కాలేజీ లో రక్తదాన శిబిరం నిర్వహిస్తామని డా ప్రావీన తెలిపారు.. దీనికి సంబంధించి కోఆర్డినేటర్ డా ప్రవీణ ప్రోగ్రాం ఆఫీసర్స్ సమీక్ష నిర్వహించారు. రక్తం దానం చెయ్యడం వల్ల ఆపదలో ఉన్నవారి ప్రాణాలు కాపాడుతామని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయవచ్చని అన్నారు. రక్త దానం చేసిన వారికీ రూ:3,00000 లక్షల విలువ చేసే పర్సనల్ ఆక్సిడెంట్ హెల్త్ రేవుంబూరెసెమెంట్ కార్డ్స్ మరియు అప్రెసియేషన్ సర్టిఫికెట్స్ ఇస్తారని కోఆర్డినేటర్ డా కె. ప్రవీణ తెలిపారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు రవి కుమార్, ఈశ్వర్ కుమార్, డా శివకుమార్ సింగ్, జ్ఞానేశ్వర్, డావెంకట రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని మండలంలో ఉన్న నల్లవల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ ఆంజనేయులు యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో ఉన్నప్రజలు ప్రతి ఒక్కరూ అభ్యాసం 6 గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవాలని సర్పంచ్ తెలియజేశారు. ఈ అవకాశాన్ని గ్రామంలోఉన్న ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరామ్, ఎపిఓ నరసయ్య, గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం మండల సర్వసభ్య సమావేశం

**దేవరకద్ర. మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని మండల సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 8వ తేదీన నిర్వహించనున్నట్లు ఈ సమావేశానికి. నియోజకవర్గ ఎమ్మెల్యే జీఎం అర్.మధుసూదన్ రెడ్డి గారు వస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసులు వెల్లడించారు. సోమవారం ఉదయం. 11. గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. సమావేశంలో దేవరకద్ర మండలంలోని గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు భవిష్యత్తు లో చేపట్టనున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై సమావేశంలో చర్చించనున్నట్లు వెల్లడించారు ఈ సమావేశానికి మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ పథకాలు పకడ్బందీగా అమలు

### - మాజీ జెడ్పిటిసి కేతేపల్లి రవి



**పానగల్ (మేజర్ న్యూస్ ):** ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వ పథకాలు పకడ్బందీగా అమలు కానున్నాయని మాజీ జడ్పిటిసి ప్రస్తుత వెంగళాయపల్లి ఎంపీటీసీ కేతేపల్లి రవి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంగళాయిపల్లి గ్రామంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభలో ఆయన మండల ప్రత్యేక అధికారి రహమాన్, ఇన్చార్జి ఎంపిడిఓ రఘురాం అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి కేతేపల్లి రవి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే తప్పనిసరిగా నిలబెట్టుకుంటుందని అందులో భాగంగానే అభయ హస్తం 6 గ్యారంటీలను అమలుపరిచేందుకు ప్రజాపాలన గ్రామసభల ధ్వార దరఖాస్తులు స్వీకరించి అర్హులైన లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు ఫారాలను సైతం ప్రభుత్వమే ఉచితంగా అందించిందని, గత ప్రభుత్వంలో దరఖాస్తులు చేసుకునేందుకు ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని అయన గుర్తు చేశారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందించేందుకు కృషి చేస్తామని ప్రజలకు కేతేపల్లి రవి భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఉపాధి ఏపీఓ కురుమయ్య ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లక్ష్మీ కుమార్ స్థానిక సర్పంచ్ అశోక్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులు సుజీవన్ గోపాల్ పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ, పిఎంపి డాక్టర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించి వైద్య సేవలు అందించాలి

### - వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** వనపర్తి నియోజకవర్గం పరిధిలో ఉన్న ఆర్ఎంపి, పి.ఎం.పి డాక్టర్లు ప్రభుత్వ నిబంధనలకు లోబడి వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి పట్టణంలో ని ఎంబీ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఆర్ ఎంపీ,సీఎంల విజ్ఞాన సదస్సు లో ముఖ్యఅతిథి పాల్గొని ప్రసంగించారు. గ్రామీణ ప్రైవేటు వైద్యులక ఎల్లవేళలా తన సహాయ, సహకారాలు ఉంటాయన్నారు. వైద్యులందరూ దేవుళ్ళతో సమానమని, వైద్య వృత్తిని వ్యాపార కోణంలో చూడకూడదని ఆయన సూచించారు.ఆర్.ఎం.పి, పిఎంపిల వైద్యులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించేందుకు తాను ఎల్లవేళలా సహకరిస్తానన్నారు. ఆర్ఎంపి, పిఎంపి వైద్యుల సంఘ భవన నిర్మాణానికి తన వంతు కృషిచేస్తానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఆర్ఎంపి, పిఎంపి వైద్యులు,తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ తల్లి జాతర మహోత్సవాలు ప్రారంభం



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** నవాబ్ పేట మండలం పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామ సమీపంలో ఉన్న పర్వతాపూర్ మైసమ్మ తల్లి జాతర మహోత్సవాలు ప్రారంభం అయిన సందర్భంగా గ్రామ సర్పంచ్ జంగమ్మ ఆలయ చైర్మన్ కృష్ణయ్య కార్యనిర్వహణాధికారి మధన్ ఈశ్వర్ రెడ్డి గ్రామ పెద్దలు ప్రజల ఆధ్వర్యంలో అమ్మ వారి పట్టు వస్త్రాలు పసుపు కుంకుమ కాకర్ల పహాడ్ గ్రామంలో ఊరేగింపు నిర్వహించి ఆలయానికి తీసుకేళ్ళి అమ్మ వారికి సమర్పించారు. అమ్మ వారి సన్నిధిలో గణపతి పూజతో మొదలుపెట్టి కలశ స్థాపన, ధ్వజారోహణం, అంకురార్పణ కార్యక్రమాలు నిర్వహించారు.

## అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు అందాలి : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్‌రూరల్ మేజర్‌న్యూస్:** మక్తల్ మండల పరిధిలోని కాచ్ వార్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాల అమలు చేసేందుకు ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులతో ఆరు గ్యారెంటీలను పకడ్బందీగా అమలు చేసేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా కాచ్ వార్ గ్రామపంచాయతీ లబ్ధిదారులతో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తహసిల్దార్ సువర్ణ రాజ్ ఆధ్వర్యంలో దరఖాస్తులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శేఖర్ రెడ్డి, యంపీటీసీ బలరాంరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ భాస్కర్, ఆర్ఐ విజయ్ కుమార్, టైపిస్ట్ శ్రీదేవి, జూనియర్ అసిస్టెంట్లు రంజిత్, శ్రీనివాసులు, కవిత, అంగన్వాడి టీచర్లు ఆశవర్కర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ సంక్షేమం కోసం పనిచేస్తా - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** సీనియర్ సిటిజన్స్ ఫోరం సభ్యుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తా అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సీనియర్ సిటిజన్స్ శుక్రవారం పట్టణ సీనియర్ సిటిజన్స్ ఫోరం నెలవారి సమావేశంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. మీయొక్క అనుభవం చాలా గొప్పది అని, మీ ఆలోచనలు మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధికి ఉపయోగించాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సహాయ కేంద్రం ఏర్పాటు చేస్తా అని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగపతి రావు, నాగేశ్వరరావు, నాగభూషణం, అక్కినేని నారాయణ రావు, టి రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా దళిత జర్నలిస్టులకు అవకాశం కల్పించాలి - దళిత జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్



**నవాబ్‌పేట మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ పదవికి దళిత జర్నలిస్టులకు అవకాశం కల్పించా లి అని దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ అన్నారు . మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో శుక్రవారం దళిత జర్నలిస్టుల ఫోరం మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు కొంగళ్ళ కృష్ణయ్య అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాశపోగు జాన్ మాట్లాడుతూ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ పదవితో పాటు ప్రతి జిల్లాలో జర్నలిస్టు అక్రిడిటేషన్ కమిటీలో సభ్యులు గా అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా దళిత జర్నలిస్టుల కుటుంబాలను మొదటి విడయలో అవకాశం కల్పించాలని కోరారు. గత ప్రభుత్వం ధళిత భందు ఇస్తామని మొండి చెయ్యి చూపారు. కాంగ్రేస్ పార్టీ దివంగత ఇందిరాగాంధీ దళితులను ఎంతో ఆదుకున్న ప్రభుత్వం గా గుర్తింపు ఉంది. ఇప్పుడున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళిత జర్నలిస్టులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి అని దళిత జర్నలిస్టుల ఫోరం తరపున కోరారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగత్ ప్రకాష్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్ము దామోదర్ సుకుమార్ లు పాల్గొన్నారు.

# భక్తులకు సౌకర్యాలు కల్పించాలి

**- సింగోటం శ్రీలక్ష్మినర్సింహా స్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణపై మంత్రి జూపల్లి సమీక్ష**



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్‌జిల్లాలోని సింగోటం శ్రీలక్ష్మినర్సింహా స్వామి క్షేత్రంలో బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలని అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. జనవరి 15 నుంచి జరగనున్న సింగోటం శ్రీలక్ష్మినర్సింహా స్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. స్వామివారి పుష్కరిణి, పారిశుద్ధ్యం, పార్కింగ్, లైటింగ్, నీటి సరఫరా, రవాణా సదుపాయాలు కల్పించాలన్నారు. అనంతరం ఆలయ క్యాలెండర్ ను మంత్రి ఆవిష్కరించారు. ఈనెల 15 నుంచి శ్రీ లక్ష్మినర్సింహా స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. 16న అభిషేకం మహోత్సవం, బ్రహ్మోత్సవ సంకల్పం, గణపతి పుణ్య హావచనం, అఖండ స్థాపన, నవగ్రహ వాస్తు ధ్వజారోహణ, అగ్ని ప్రతిష్ట పానాధి కార్యక్రమాలు కొనసాగనున్నాయి. 17వ తేదీన బ్రహ్మోత్సవం, సింహావాహనసేవ, 18న బ్రహ్మోత్సవాల్లోప్రధాన ఘట్టమైన బ్రహ్మోత్సవం తేరు, రథోత్సవం, 19న అమ్మవారి అభిషేక ఉత్సవం, రాత్రి 7 గంటలకు స్వామివారి పుష్కరిణిలో తెప్పోత్సవం, 20న ప్రత్యేక శేష వాహన సేవ, 21న హంస వాహన సేవ కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**- అవినీతి అక్రమాలు లేని పరిపాలన కొనసాగిస్తా - జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి**

**- కేతిరెడ్డిపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ**





**బాలానగర్ మేజర్‌న్యూస్:** గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి అక్రమాలు లేని పాలన అందిస్తామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు శుక్రవారం మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ 20 లక్షల నిధులతో మంజూరైన నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి చేశారు అనంతరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో సూపరిపాలన జరిగేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించేందుకు ఎంతో కృషి చేస్తుందని రాబోయే రోజుల్లో గ్రామాలను మరింత అభివృద్ధి చేసి గ్రామాలను సస్యశ్యామలం చేస్తామని తెలిపారు గత బీఆర్ఎస్ ప్రభుత్వ రాక్షసి పాలన పోయి.. ప్రజలు కోరుకున్న కాంగ్రెస్ పాలన వచ్చిందని చెప్పారు. ప్రజల ఆలోచనకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను వెలికి తీస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి భిన్నంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మంచి పరిపాలన అందిస్తామని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్, గ్రామ సర్పంచ్ రామ్ రెడ్డి, టిపిసిసి మెంబర్ దత్తాత్రేయ, ఆది రమణ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, ఎంపీటీసీ వెంకట్రావు నాయక్, ప్రతాప్, భద్రు నాయక్, బుజ్జా నాయక్, కిషన్ నాయక్, యాదగిరి ముదిరాజ్, మధు, రఫిక్, యాదయ్య, రాజు నాయక్, ఆరేళ్ళ యాదయ్య, హన్మంతు నాయక్, బాబు నాయక్, కృష్ణయ్య, అమర్ సింగ్, హాతిరం నాయక్, నాగరాజు, మహేష్, గోపాల్ నాయక్, లింబ్యా నాయక్, విక్రమ్, రవి, శ్రీను, వార్డు సభ్యులు వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తులన్నిటిని ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుంది : కలెక్టర్

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ప్రజాపాలన ద్వారా స్వీకరించిన దరఖాస్తులన్నింటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ స్పష్టం చేశారు. శుక్రవారం అయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజా పాలన దరఖాస్తుల డేటా ఎంట్రీ కోసం నియమించబడిన డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన కార్యక్రమం గ్యారంటీ పథకాల కోసం తీసుకున్న ప్రతి ఒక్కరి దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తులను పూర్తి జాగ్రత్తగా, ఎలాంటి తప్పులు లేకుండా డేటా నమోదు చేయాల్సిన బాధ్యత డేటా ఎంట్రీ ఆపరేటర్ల పై ఉందని అన్నారు. ఇందుకుగాను ప్రభుత్వం తరఫున అవసరమైన కంప్యూ టర్లు, ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. డేటాను నమోదు చేసేవిషయంలో ఆపరేటర్లకు సహాయకులను నియమిస్తామని, ముఖ్యంగా సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి లేదా కౌంటర్ల ఇన్చార్జిలు ఎవరో ఒకరు డేటాను నమోదు చేసేందుకు సహకరిస్తారని తెలిపారు. దరఖాస్తులను పూర్తిపారదర్శకంగా ఎంట్రీ చేయడంలో డేటాఎంట్రీ ఆపరేటర్ల పైనే ఎక్కువ బాధ్యత ఉంటుందని చెప్పారు. జిల్లాలో స్వీకరించిన దరఖాస్తులన్నింటిని డేటాఎంటర్ చేసేందుకు 46 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక్కో బృందానికి ఒక్కో లాగిన్ ఇవ్వడం జరుగుతుందని, శుక్రవారం నుండే ఒక్కో డేటా ఎంట్రీ ఆపరేటర్ కనీసం 5 దరఖాస్తుల డేటా ఎంటర్ చేయాలని, దానివల్ల డేటా ఎంట్రీలో ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకునెందుకు అవకాశం ఉంటుందని అన్నారు. డేటాఎంట్రీలో ఎలాంటి పొరపాట్లు చేయవద్దని, అలాగే దరఖాస్తు ఫారాలు ఎట్టి పరిస్థితుల్లో బయటికి వెళ్లకూడదని, సంబంధిత కార్యాలయంలోనే డేటా ఎంట్రీ చేయాలని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు సమర్పించిన అన్ని దరఖాస్తులు డేటా ఇంటర్ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు, ఆర్డీవో అనిల్ కుమార్, ఈ- జిల్లా మేనేజర్ చంద్రశేఖర్ ఉన్నారు.

## దేవరకద్ర బస్టాండ్‌లోకి ప్రతి బస్సు వెళ్లాలి - ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి





**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోనీ శుక్రవారం నాడు దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్. మధుసూదన్ రెడ్డి ఆర్టీసీ ఆర్ అండ్ ఆర్బీ అధికారులతో సమావేశం నిర్వహించారు. అన్నతరం. ఓవర్ బ్రిడ్జి దిగిన ప్రతి బస్సు కూడా ఆర్టీసీ బస్టాండ్ లోకి వెళ్లాలని మహబూబ్నగర్ జిల్లా ఆర్టిసి డిపో మేనేజర్ సుజాతను కోరారు. దేవరకద్ర లో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ఆర్అండ్ అధికారులు. రోడ్ల వెడల్పు చేసి చూడాలని అధికారులను ఆదేశించారు. రోడ్డుకు ఇరువైపులా చేయాలని వెడల్పు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా ఆర్టీసీ డిఎం సుజాత ఆర్ అండ్ బి అధికారులు దేవరకద్ర మండల మాజీ జెడ్పిటి సభ్యులు లక్ష్మీకాంత్ రెడ్డి దేవరకద్ర మండల పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి. అరవింద్ కుమార్ రెడ్డి ఆది హనుమంత్ రెడ్డి అంజన్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.